## పాకిస్థాన్ త్రివిధ దళాలకు అధిపతిగా మునీర్

ఈ నియామకంతో ఆయన పాకిస్థాన్‌లో అత్యంత శక్తివంతమైన వ్యక్తిగా అవతరించారు. ఈ మేరకు పాక్ అధ్యక్ష కార్యాలయం అధికారికంగా నోటిఫికేషన్ విడుదల చేసింది.ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లను ఏకీకృతం చేసే లక్ష్యంతో 27వ రాజ్యాంగ సవరణ ద్వారా పాక్ ప్రభుత్వం ఈ సీడీఎఫ్ పదవిని తీసుకొచ్చింది. ప్రధాని సిఫార్సు మేరకు అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ ఈ నియామకాన్ని ఆమోదించినట్టు అధ్యక్ష కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పదవిలో మునీర్ ఐదేళ్ల పాటు కొనసాగుతారు. సీడీఎఫ్‌గా ఆయనకు అధ్యక్షుడితో సమానంగా న్యాయపరమైన రక్షణ లభిస్తుంది. దీనివల్ల ఆయనపై ఎలాంటి విచారణ జరిపే అవకాశం ఉండదు.ఆర్మీ చీఫ్‌గా పనిచేసిన అసిమ్ మునీర్ ఈ ఏడాదే అరుదైన ఫీల్డ్ మార్షల్ హోదాను కూడా అందుకున్నారు. పాక్ చరిత్రలో జనరల్ అయూబ్ ఖాన్ తర్వాత ఈ గౌరవం పొందిన రెండో వ్యక్తి మునీర్ కావడం విశేషం. గత నెల 29న ఆయన ఆర్మీ చీఫ్ పదవీ కాలం ముగిసిందికాగా, ఈ నియామకానికి ముందు ప్రభుత్వం, సైన్యానికి మధ్య విభేదాలు ఉన్నాయని, ప్రధాని షేక్ బాజ్ షరీఫ్ కావాలనే ఆలస్యం చేస్తున్నారని ఊహాగానాలు వెలువడ్డాయి. అయితే, వాటన్నింటికీ తెరదిస్తూ ప్రభుత్వం తాజాగా అధికారిక ప్రకటన విడుదల చేసింది.

## ఎడారిలో కూలిన అమెరికా యుద్ధ విమానం

ముందే పారాచూట్ సహాయంతో సురక్షితంగా బయటపడ్డారు. యుద్ధ విన్యాసాల ప్రదర్శన స్క్వాడ్రన్ (థండర్‌బర్డ్స్)కు చెందిన యుద్ధ విమానం దక్షిణ కాలిఫోరనియాలోని ట్రోనా ఎయిర్‌పోర్ట్ సమీపంలో కూలిపోయిందనీ సైన్యం తెలిపింది. కానీ.. పైలట్ స్వల్ప గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని వెల్లడించింది. బుధవారం ఉదయం 10:45 గంటల ప్రాంతంలో శిక్షణలో ఉండగా ఎఫ్%-%16ఇ ఫైటర్ ఫాల్కన్ కూలిపోయిందని తెలిపింది. ఈ ప్రమాదంపై దర్యాప్తు నిర్వహిస్తున్నామని ఎయిర్‌ఫోర్స్ ఒక ప్రకటనలో తెలిపింది. నేవీకి చెందిన థండర్‌బర్డ్స్, బ్లూ ఏంజిల్స్ స్క్వాడ్రన్‌లోని ఫైటర్ జే ట్స్ యుద్ధ విన్యాసాలకు ప్రసిద్ధి. అతి సమీపంగా ఎగరడంలో శిక్షణ పొందినవి. దశాబ్దాలుగా ఉపయోగిస్తున్న విమానాలు పదుల సంఖ్యలో ప్రమాదాలకు గురయ్యాయి.

## "సోమాలియా వలసదారులు అమెరికాకు పెనుభారంగా మారారు.

కేబినెట్ మీటింగ్ అనంతరం జరిగిన ప్రెస్‌మీట్‌లో ట్రంప్ సంచలన వ్యాఖ్యలే చేశారు. "సోమాలియా వలసదారులు అమెరికాకు పెనుభారంగా మారారు. వాళ్ల సంక్షేమం కోసం ఫెడరల్ ప్రభుత్వం అనవసర ఖర్చులు చేస్తోంది. తిరిగి వాళ్ల నుంచి మన దేశానికి ఒరుగుతోంది ఏం లేదు. అలాంటి వాళ్లను మన దేశంలో ఉంచాల్సిన అవసరం లేదు" అని అన్నారు. ఆ దేశం అస్సలు మంచిది కాదు. పైగా కంపు కొడుతుంటుంది. మన దేశంలోకి అలాంటి చెత్తను అనుమతిస్తే.. దేశం తప్పు దారిలో వెళ్తుంది. ఇల్హాన్ ఒమర్ ఓ చెత్త. ఆమె స్నేహితులు కూడా చెత్తనే. వాళ్లు పని చేసే రకం కాదు. అమెరికాకు ఏ రకంగానూ ఉపయోగపడకపోగా.. ఫిర్యాదులతో బద్నాం చేస్తున్నారు. అలాంటి వాళ్లతో ఏం లాభం?.. అని అన్నారాయన. అయితే మిన్నియాపోలిస్ మేయర్ జాకోబ్ ఫ్రే పైఆరోపణలను ఖండించారు. అభివృద్ధిలో సోమాలియ కమ్యూనిటీ కీలకంగానే వ్యవహరిస్తోందని.. సమాజానికి ట్రంప్ తప్పుడు సందేశాన్ని పంపుతున్నారని అన్నారు. మిన్నెసోటా డెమోక్రాటిక్ గవర్నర్ టిమ్ వాల్జ్ సైతం ట్రంప్ కామెంట్లను ఖండించారు. మరోవైపు.. ట్రంప్ వ్యాఖ్యలపై ఇల్హాన్ ఒమర్ స్పందించారు.

## రాజుగారికి ఒక న్యాయం, రెడ్డిగారికి మరో న్యాయమా?

వ్యవహరిస్తోందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, యాంకర్ శ్యామల తీవ్రస్థాయిలో విమర్శించారు. "రాజు గారికి ఒక న్యాయం, రెడ్డి గారికి మరొక న్యాయమా?" అంటూ ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. తిరుమల, సింహాచలం దేవస్థానాల్లో జరిగిన దొంగతనాల విషయంలో ప్రభుత్వం రెండు రకాలుగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల పరకామణిలో రూ.72 వేల విలువైన డాలర్లు దొంగతనం జరిగితే, నిందితుడి నుంచి న్యాయమూర్తుల సలహా మేరకు రూ.14 కోట్ల విలువైన ఆస్తిని టీటీడీ పేరిట రాయించారని శ్యామల పేర్కొన్నారు. కానీ గత టీటీడీ చైర్మన్లుగా ఉన్న వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిలపై నిందలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో, సింహాచలం దేవస్థానం హుండీలో రూ.55 వేలు దొంగతనం జరిగితే దేవస్థానం చైర్మన్ అశోక్ గజపతిరాజును అందలం ఎక్కిస్తున్నారని విమర్శించారు. ఆ దొంగతనం చేసిన వ్యక్తి నుంచి ఏమైనా రికవరీ చేశారా..? దీనిపై ఎందుకు మాట్లాడటం లేదని మండిపడ్డారు.ఇదే క్రమంలో బీఆర్ నాయుడు (టీటీడీ చైర్మన్) తిరుమల ఏడు కొండలు కాదని, ఎనిమిది కొండలని అంటున్నారు... ఎనిమిదోది "చెత్త కొండ" అని వ్యాఖ్యానించారని శ్యామల ఆరోపించారు. దీనిపై పిఠాపురం పీఠాధిపతి పీపీపీ స్పందన ఏమిటో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ లను ట్యాగ్ చేశారు.

## మీ దేవుడి విషయంలో ఇలాగే వ్యవహరిస్తారా?

జగన్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ అంశాలపై ఎక్కడైనా చర్చకు తాను సిద్ధమని సవాల్ విసిరారు. శుక్రవారం తిరుపతిలో మీడియాతో మాట్లాడిన ఆయన, హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా జగన్ మాట్లాడారని ఆరోపించారు.శ్రీవారి ఆలయానికి సంబంధించిన వ్యవహారాలపై జగన్ ఎగతాళిగా మాట్లాడటం దారుణమన్నారు. "శ్రీవారి ఖజానాలో చోరీ జరిగితే దాన్ని చిన్న చోరీ అంటారా? మీ దేవుడి విషయంలో కూడా ఇలాగే వ్యవహరిస్తారా?" అని జగన్‌ను సూటిగా ప్రశ్నించారు. పరకామణి చోరీ తర్వాత జరిగిన రాజీ వ్యవహారంలో జగన్‌కు కూడా వాటా ఉందేమోనని భానుప్రకాశ్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. "ఇకపై దొంగతనాలు చేసిన వాళ్లు మీ దగ్గరికి వస్తే రాజీ చేయిస్తారా?" అని ఎద్దేవా చేశారు.తాము దేవుడిని అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేయడం లేదని, గత వైసీపీ ప్రభుత్వమే దేవుడిని రాజకీయాలకు వాడుకుందని విమర్శించారు. కల్తీ నెయ్యి వ్యవహారంపై విచారణ జరుగుతోందని, త్వరలోనే నిజాలు బయటకు వస్తాయని స్పష్టం చేశారు. గోపూజలు చేసే వైవీ సుబ్బారెడ్డి కల్తీ నెయ్యిపై ఎందుకు స్పందించలేదని నిలదీశారు. సిట్ అధికారులను విమర్శించడం సరికాదని, వారికి జగన్ వెంటనే క్షమాపణ చెప్పాలని భానుప్రకాశ్ రెడ్డి డిమాండ్ చేశారు.

## 7న కాంగ్రెస్ రెండేళ్ల వైఫల్యాలపై మహాధర్నా

ఈ నెల 7న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇందిరాపార్కు వద్ద.. కాంగ్రెస్ రెండేళ్ల పాల నా వైఫల్యాలపై 'గల్లంతైన గ్యారంటీలు - నెరవేరని వాగ్దానాలు, ప్రజా వంచనకు రెండేళ్లు' నినాదంతో మహాధర్నా నిర్వహిస్తున్నట్టు బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు వెల్లడించారు. హిల్ట్ పాలసీ, జీహెచ్ఎంసీలో పురపాలికల విలీనం, మొత్తంగా పాలనా వైఫ ల్యాలను ఎండగట్టేలా దీనిని చేపడుతున్నా మన్నారు. ఈ ధర్నాలో భాగంగా.. ప్రభు త్వానికి వ్యతిరేకంగా చార్జిషీట్ విడుదల చేస్తా మని తెలిపారు. ఆయన గురువారం బీజేపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. నెరవేర్చని హామీల చిట్టాను ప్రజల ముందు పెడతామన్నారు. పంచాయతీ ఎన్నికల కార ణంగా... ఈ ధర్నా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం లేదని, గ్రేటర్ పరిధిలోని 8 జిల్లాల్లోనే దీనిని నిర్వహిస్తున్నామన్నారు. కాగా, రాంచందర్‌రావును సినీనటుడు శుభలేఖ సుధాకర్ కలిసి ఎస్పీ బాలసుబ్ర హ్మణ్యం విగ్రహావి ష్కరణ కార్యక్రమానికి ఆహ్వానించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నెల 7న నిర్వహించ తలపెట్టిన ప్రజాపాలన దినోత్సవానికి వ్యతిరేకంగా అదే రోజు 'తెలంగాణ ప్రజా వంచన దినం' నిర్వహిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు తెలిపారు. రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఇందిరా పార్కు వద్ద మహాధర్నా నిర్వహిస్తామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ఛార్జ్‌షీట్ విడుదల చేస్తామని తెలిపారు.

## మీరు కన్వర్షన్ చేసిన ప్రతి గజం వివరాలు బయటపెడతా..

అక్షన్ లో కొనుగోలు చేసిన భూములు అన్నింటిని వెనక్కి తీసుకుని భూముల కన్వర్షన్ రద్దు చేస్తామంటున్నారు..మీరు చేసినవన్నీ మేము వెనక్కి తీసుకుంటున్నామా? అని ప్రశ్నించారు. ఇండస్ట్రియల్ జోన్ లో ఉన్నవాటిని కన్వర్షన్ చేస్తామని అంటున్నారని ఈ రెండు పాలసీలను పదేళ్లు అమలు చేసింది బీఆర్ఎస్ నే అన్నారు. కేటీఆర్ మంత్రిగా ఉన్నప్పుడే రూ.101కోట్లకు అమ్మారని చెప్పారు. నేరుగా అమ్మారా.. వెనకాల ఉన్నారా అన్నది తెలీదుగానీ అమ్మేశారని చెప్పారు. ఓఆర్ఆర్ అమ్మేశారని కొన్ని వేల ఎకరాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా అమ్మేశారని విమర్శించారు.ఎల్బీనగర్ లో సిరీస్ కంపెనీ భూములను కన్వర్షన్ చేశారని ఆరోపించారు. ఇండస్ట్రీ నడిచేటప్పుడు ఆ కంపెనీ చుట్టుపక్కల నివసించేవారు బోర్లు వేస్తే నీళ్లు పచ్చగా వస్తున్నాయని అనేకసార్లు రోడ్లపైకి వచ్చారని అన్నారు. కెమికల్ ఇండస్ట్రియల్ జోన్ గా ఉన్న ప్రాంతాన్ని మీరు రెసిడెన్షియల్ జోన్ గా మార్చారని మండిపడ్డారు. ఐడీపీఎ మరియు ఇతర ప్రాంతాల్లోని మీ బినామీలు, మీ మంత్రులకు సంబంధించిన భూములను కూడా అలగే చేశారన్నారు. మీరు చేసినట్టు చేయడం మావల్ల కాదని కాంగ్రెస్ నేషనల్ పార్టీ అని అన్నారు. రూ.5 లక్షల కోట్లు ఎలా వస్తాయని ప్రశ్నించారు. మీరు అక్రమంగా కన్వర్షన్ చేసిన ప్రతి గజం వివరాలు బయటపెడతామని హెచ్చరించారు.పల్లెల్లోనే కాకుండా అర్బన్ ప్రాంతాల్లో కూడా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

## జగన్ హయాంలో ఆర్థిక విధ్వంసం: యనమల

ఆర్థిక క్రమశిక్షణకు ఉద్దేశించిన ఎఫ్ఆర్ఎంబీ(ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ అండ్ బడ్జెట్ మేనేజ్‌మెంట్) నిబంధనలను జగన్ తన పాలనలో ఎప్పుడూ పాటించలేదని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో బడ్జెట్ రుణాలు 6.5 లక్షల కోట్లకు చేరాయని, ఇది జీఎస్డీపీలో 35 శాతమని తెలిపారు. ఆ రుణాలను ఎక్కడ ఖర్చు చేశారో కూడా లెక్కలు లేవన్నారు. కాగా.. జగన్ మైనార్టీల ద్రోహి అని, 2014-19 మధ్య కాలంలో మైనార్టీలకు చెందిన 11 సంక్షేమ పథకాలను జగన్ అధికారంలోకి రాగానే రద్దు చేశారని టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ విమర్శించారు. జగన్ హయాంలో వేలాది ఎకరాల వక్ఫ్ భూములను కబ్జా చేశారని, 12 మైనార్టీ గురుకులాలకు ఒక్క రూపాయి ఇవ్వలేదని ధ్వజమెత్తారు.

## నాన్న నా పీటీఎంకు ఎప్పుడూ రాలేదు... కానీ మీరు అదృష్టవంతులు

తప్పకుండా వెళతానని తెలిపారు.తన తండ్రి, ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గంలోని భామిని ఏపీ మోడల్ స్కూల్‌లో నిర్వహించిన 'మెగా పీటీఎం 4.0' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.

ఆయన తల్లి త్యాగం మరువలేనిది

చదువు విలువను, తల్లిదండ్రుల త్యాగాన్ని విద్యార్థులకు అర్థమయ్యేలా మంత్రి లోకేశ్ ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితంలోని ఒక ముఖ్య ఘట్టాన్ని వివరించారు. "ఒకప్పుడు మన దేశాన్ని బ్రిటిష్ వారు పాలిస్తున్న రోజుల్లో, సుబ్బమ్మ అనే తల్లి తన కొడుకుని ఎంతో కష్టపడి చదివించింది. ఒకసారి కొడుకు ఫీజు కోసం మూడు రూపాయలు కట్టాల్సి రాగా, ఆమె వద్ద డబ్బులు లేవు. తన పుట్టింటి వారు ఇచ్చిన పట్టుచీరను తాకట్టు పెట్టి ఆ ఫీజు కట్టింది. తల్లి పడిన ఆ కష్టాన్ని చూసిన కొడుకు పట్టుదలతో చదివి బారిస్టర్ అయ్యారు. పత్రికా సంపాదకుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా బ్రిటిష్ వారిని ఎదిరించి నిలిచారు. స్వాతంత్ర్యం వచ్చాక సమైక్య ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి అయ్యారు. ఆయనే మన టంగుటూరి ప్రకాశం పంతులు గారు. తల్లిదండ్రుల త్యాగాల వల్లే మనం ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నామని, వారి కలలను నిజం చేయాల్సిన బాధ్యత మీపై ఉందని" లోకేశ్ విద్యార్థులకు హితవు పలికారు.

పాఠశాలల్లో రాజకీయాలకు ఫుల్ స్టాప్

విద్యావ్యవస్థను రాజకీయాలకు అతీతంగా తీర్చిదిద్దుతున్నామని లోకేశ్ స్పష్టం చేశారు. "పాఠశాలల్లో రాజకీయాలు ఉండకూడదన్నది మా ప్రభుత్వ విధానం. అందుకే ఇప్పుడు ఏ పాఠశాలలోనూ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి లేదా నా ఫొటోలు కనిపించవు. పాఠశాల భవనాలకు పార్టీ రంగులు లేవు, రాజకీయ కార్యక్రమాలు లేవు. విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి పేరుతో స్టూడెంట్ కిట్స్, డొక్కా సీతమ్మ గారి పేరుతో సన్న బియ్యంతో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం" అని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సంస్కరణలు తీసుకొచ్చామని, వన్ క్లాస్ - వన్ టీచర్ విధానం, క్లిక్కర్ టెక్నాలజీ, పారదర్శక ఉపాధ్యాయ బదిలీలు, పాఠశాలలకు స్టార్ రేటింగ్స్ వంటివి అమలు చేస్తున్నామని తెలిపారు.విద్యావ్యవస్థలో సంస్కరణల కోసం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిరంతరం సలహాలు, సూచనలు ఇస్తున్నారని లోకేశ్ తెలిపారు. "పవనన్నతో స్కూళ్ల స్థితిగతులపై చర్చిస్తున్నాం. మేమంతా ఒక టీమ్‌గా పనిచేస్తున్నాం. మేం యువకులం, ఉత్సాహవంతులం. మేం మిస్సైల్స్ అయితే, మాకు ముఖ్యమంత్రి చంద్రబాబు గారు జీపీఎస్ లాంటి వారు. ఆయన మాకు దిశానిర్దేశం చేస్తారు" అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, క్వాలిఫైడ్ టీచర్లు, ఉచిత పుస్తకాలు, యూనిఫాంలతో పాటు ఆటలు, యోగా వంటి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, ఏపీ ప్రజలు గర్వపడేలా విద్యావ్యవస్థను తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఉన్నతాధికారులు కోన శశిధర్, విజయరామరాజు, బి.శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ప్రభుత్వ పాఠశాలల పట్ల సమాజంలో, ముఖ్యంగా తల్లిదండ్రుల్లో ఉన్న చిన్నచూపు ధోరణి మారాలని, వారి మైండ్‌సెట్ మారినప్పుడే విద్యావ్యవస్థ బలోపేతం అవుతుందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. పాఠశాలల్లో రాజకీయాలకు ఏమాత్రం తావులేదని స్పష్టం చేసిన ఆయన, 2029 నాటికి ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం భామినిలోని ఏపీ మోడల్ స్కూల్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ఆయన 'మెగా పీటీఎం 4.0' కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. "ప్రభుత్వ బడులపై కొంతమందికి చిన్నచూపు ఉంది. ఆ ఆలోచనా ధోరణి మారాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు గారు రాబోయే మూడేళ్లలో 'ఏపీ మోడల్ ఎడ్యుకేషన్' సాధించాలని ఆదేశించారు. ఆయన ఆదేశాలకు అనుగుణంగా, టెక్నాలజీని జోడించి మెరుగైన విద్యను అందిస్తాం. 2029 కల్లా రాష్ట్ర విద్యారంగాన్ని నెంబర్ 1 స్థానానికి తీసుకెళ్లే బాధ్యత నేను తీసుకుంటా" అని ధీమా వ్యక్తం చేశారు. దేశ భవిష్యత్తు తరగతి గది నుంచే రూపుదిద్దుకుంటుందని ముఖ్యమంత్రి బలంగా విశ్వసిస్తారని లోకేశ్ తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, దాతలు, ప్రజాప్రతినిధులు అందరినీ బడితో అనుసంధానం చేయాలనే లక్ష్యంతోనే 'మెగా పీటీఎం' కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. బాపట్ల, సత్యసాయి జిల్లాల తర్వాత ఇప్పుడు పార్వతీపురం మన్యం జిల్లాలో ఈ కార్యక్రమం నిర్వహించడం ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల విద్యపై సమానంగా దృష్టి సారించామని వివరించారు.విద్యతో పాటు విద్యార్థులకు నైతిక విలువలు కూడా ఎంతో ముఖ్యమని లోకేశ్ నొక్కిచెప్పారు. "పిల్లల భవిష్యత్తుకు చదువు ఒక్కటే సరిపోదు, నైతిక విలువలు చాలా అవసరం. అందుకే ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు గారిని నైతిక విలువల సలహాదారుగా నియమించాం. ఆయన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా పుస్తకాలు రూపొందిస్తున్నారు. 6 నుంచి 10వ తరగతి పిల్లలకు నైతిక విలువలపై పాఠాలు చెబుతున్నాం'' అని తెలిపారు. ఇటీవల పుట్టపర్తిలో సత్యసాయి బాబా శతదినోత్సవ వేడుకల్లో వేలాది మంది విద్యార్థులు చూపిన క్రమశిక్షణ, పరిశుభ్రతను స్ఫూర్తిగా తీసుకుని మన పాఠశాలలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ, ప్రముఖ కథా రచయిత కీ.శే. కాళీపట్నం రామారావు (కారా) మాస్టారు చెప్పిన 'సామాజిక రుణం' అనే మాటను లోకేశ్ గుర్తుచేశారు. "మనం తల్లి, తండ్రి, గురువు రుణాలతో పాటు సమాజ రుణం కూడా తీర్చుకోవాలి. మనమంతా కలిసి బడిని బాగుచేయడం ద్వారా ఆ సామాజిక రుణం తీర్చుకుందాం" అని ఆయన పిలుపునిచ్చారు.

## పరిశ్రమల భూముల్లో కమర్షియల్ కాంప్లెక్స్‌లు, విల్లాలా?

రూ. 5 లక్షల కోట్ల విలువైన భూములను దోచుకునేందుకు 'హిల్ట్ పి' తెచ్చిందంటూ బీఆర్ఎస్ పోరుబాట చేపట్టింది. ఇందులోభాగంగా కేటీఆర్ గురువారం మేడ్చల్ జిల్లా జీడిమెట్ల, షాపూర్‌నగర్‌లో పర్యటించారు. పారిశ్రామికవాడలోని హమాలీల అడ్డా వద్ద కార్మికులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, సత్యవతి రాథోడ్‌తో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఒకప్పుడు ప్రభుత్వాలు పరిశ్రమలు, ఉద్యోగ ఉపాధి కల్పన కోసం ఇచ్చిన భూములను ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నారని మండిపడ్డారు. 'పరిశ్రమలు వద్దంటూ అపార్ట్‌మెంట్లు, విల్లాలు, కమర్షియల్ కాంప్లెక్స్‌లు కట్టుకోవాలని పారిశ్రామిక భూములను ఇస్తున్నారు. ప్రభుత్వం చెబుతున్నట్లు అవి ప్రైవేట్ వ్యక్తుల భూములు కావు. ప్రైవేట్ వ్యక్తులకు ప్రజల కోసం ప్రభుత్వం ఇచ్చిన భూములు. పరిశ్రమలు పెట్టి ఉపాధి కల్పించాలన్న నిబంధనలతోనే ఆ భూములను ఇచ్చారు. మార్కెట్‌లో గజం ధర రూ.లక్షన్నర పలుకుతుంటే, ప్రభుత్వం కేవలం రూ.4 వేలకే ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తోంది. హైదరాబాద్‌లో పేదల ఇళ్లకు, పాఠశాలలకు, ఆసుపత్రులకు, చివరికి శ్మశానవాటికలకు కూడా స్థలం లేదు.. కానీ, ప్రైవేట్ వ్యక్తులకు 9,300 ఎకరాల భూమిని ప్రభుత్వం అప్పనంగా ఇస్తామంటోంది' అని చెప్పారు. ఈ 9,300 ఎకరాలను వెనక్కి తీసుకొని, అక్కడ కాంగ్రెస్ చెబుతున్న ఇందిరమ్మ ఇళ్లు, యంగ్ ఇండియా స్కూల్స్, ఆసుపత్రులు కట్టాలని హితవు పలికారు.కాంగ్రెస్ కుంభకోణం వెనుక ఉన్న అసలు నిజాలు నిగ్గుతేల్చాలన్న ఉద్దేశంతోనే పారిశ్రామిక వాడల్లో పర్యటిస్తున్నామని కేటీఆర్ చెప్పారు. హిల్ట్ పాలసీ స్కాంపై త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని, ఈ పాలసీని వెనక్కి తీసుకొనేదాకా తమ పోరాటం కొనసాగుతుందన్నారు. తమ ప్రభుత్వం రాగానే ఈ పాలసీని రద్దు చేస్తామని, అవసరమైతే ఇందుకోసం ఒక చట్టాన్ని తెస్తామన్నారు. ఇంతటి భారీ దోపిడీని చూసి తట్టుకోలేక ఓ తెలంగాణ బిడ్డ తమకు సమాచారం ఇచ్చారని, దీనిపై తాము అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా, సమాచారం లీకైంది అంటూ ప్రభుత్వం బాధపడుతోందని పేర్కొన్నారు. ఒకవైపు రూ.170 కోట్లకు ఎకరం చొప్పున భూములు విక్రయించామంటూ రోజు వార్తలు రాయించుకుంటున్న సర్కార్, మరోవైపు కేవలం రూ.కోటికి ఎకరం చొప్పున జీడిమెట్లలో భూమిని ఎలా అమ్ముతుందని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ పేరుతో ఫార్మాసిటీ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడని దుయ్యబట్టారు. అనంతరం జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని పలు పరిశ్రమలను సందర్శించి కార్మిక సమస్యలపై కార్మికులతో, పారిశ్రామిక వేత్తలతో చర్చించారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.5 లక్షల కోట్ల భూకుంభకోణానికి పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రస్తుతం తక్కువ ధరకు విక్రయించిన భూములను వెనక్కి తీసుకుంటామని, సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పారిశ్రామిక భూముల బదలాయింపుపై ఆయన నేతృత్వంలోని బీఆర్ఎస్ నిజనిర్ధారణ బృందం జీడిమెట్ల పారిశ్రామిక పార్క్‌లో పర్యటించింది.ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, అనుముల రేవంత్ రెడ్డి కాదని, ఆయన అవినీతి అనకొండ అని విమర్శించారు. కోట్లాది రూపాయల భూకుంభకోణంపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజల కోసం, పరిశ్రమల కోసం కేటాయించాల్సిన భూములను రేవంత్ రెడ్డి ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూములను అమ్మి లక్షల కోట్ల రూపాయలు దోచుకుని ఆ సొమ్మును ఢిల్లీకి తరలించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.ఢిల్లీకి నిధులు తరలించే ప్రయత్నాలను బీఆర్ఎస్ అడ్డుకుంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు. గజం ధర రూ.లక్షన్నర పలుకుతుంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ.4,000కే అప్పగిస్తోందని ఆరోపించారు. ఫ్యూచర్ సిటీ పేరుతో ఒకచోట, హిల్ట్ పాలసీ పేరుతో మరొకచోట రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. హైడ్రా పేరుతో పేదల గుడిసెలు కూల్చివేస్తున్నారని, కానీ పెద్దవాళ్లకు మాత్రం భూములు ధారాదత్తం చేస్తున్నారని మండిపడ్డారు.బహిరంగ మార్కెట్‌లో చదరపు గజం రూ.లక్షన్నర పలుకుతున్న భూములను రూ.4వేలకు ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఆరోపించారు. గతంలో ప్రభుత్వాలు యువతకు ఉపాధి కల్పన కోసం పరిశ్రమల ఏర్పాటుకు భూములు కేటాయించాయని, అవి ప్రైవేట్ వ్యక్తులు/సంస్థల ఆస్తులు కావన్నారు. హైదరాబాద్ పారిశ్రామిక భూముల మార్పు (హిల్ట్) విధానం ముసుగులో రూ.5 లక్షల కోట్ల విలువైన ఆ భూములను సీఎం రేవంత్ రెడ్డి, ఆయన అనుయాయులు దోచుకునే కుంభకోణానికి తెరలేపారని ఆరోపించారు. 'హిల్ట్'పై బీఆర్ఎస్ పోరుబాటలో భాగంగా ఆయన గురువారం జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో పర్యటించారు. పలు పరిశ్రమలను సందర్శించి అక్కడి హమాలీ కార్మికులతో మాట్లాడారు. ప్రజలకు ఉపాధి కల్పించే పరిశ్రమలు వద్దంటూ.. అపార్ట్‌మెంట్లు, వాణిజ్య సముదాయాల నిర్మాణానికి చౌకగా భూములు ఇచ్చేందుకు ప్రభుత్వం హిల్ట్ విధానాన్ని తీసుకొచ్చిందని కేటీఆర్ విమర్శించారు.

## "ఉపాధ్యాయులు కొన్నిసార్లు విసుక్కుంటారు, అవసరమైతే చిన్న దెబ్బ వేస్తారు

పిల్లల అల్లరిని భరిస్తూ, వారిని క్రమశిక్షణలో పెడుతూ పాఠాలు చెప్పాలంటే ఉపాధ్యాయులు ఎంత అలసిపోతారో ఆలోచించండి" అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. విద్యార్థులు తమ గురువుల కష్టాన్ని అర్థం చేసుకోవాలని, వారి పట్ల గౌరవంగా మెలగాలని సూచించారు.పల్నాడు జిల్లా చిలకలూరిపేటలోని శ్రీ శారద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్ - టీచర్స్ మీటింగ్ (ఆత్మీయ సమావేశం)లో పవన్ కల్యాణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ఉపాధ్యాయులు కొన్నిసార్లు విసుక్కుంటారు, అవసరమైతే చిన్న దెబ్బ వేస్తారు. మనం వారి చేత దెబ్బ కొట్టించుకోకుండా వినయంగా ఉంటే, వాళ్ళకి సగం బరువు తగ్గించినవాళ్లం అవుతాం. జీవితంలో ఉన్నత స్థానానికి రావాలంటే గురువుల దీవెనలు ఎంతో అవసరం" అని విద్యార్థులకు హితవు పలికారు.తల్లిదండ్రుల తర్వాత విద్యార్థుల జీవితంలో ఉపాధ్యాయులదే కీలక స్థానమని, అలాంటి గురువులు దైవసమానులని కొనియాడారు. ఆడపిల్లలను కొంతవరకే చదివించి పెళ్లి చేసేయాలనే ఆలోచనను తల్లిదండ్రులు వీడాలని సూచించారు. జుబేదా, రిహానా వంటి చిన్నారుల మేధస్సు దేశానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, ఈ విషయాన్ని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించాలని కోరారు.శారీరక దారుఢ్యానికి వ్యాయామం ఎంత అవసరమో, మానసిక దారుఢ్యానికి పుస్తకాలు చదవడం కూడా అంతే ముఖ్యమని పవన్ కల్యాణ్ నొక్కిచెప్పారు. **Books are the training weights for your mind.** ఒక లక్షమంది మెదళ్లను కదిలించే శక్తి చదువుకు ఉంది" అని వ్యాఖ్యానించారు. ఇటీవల పిఠాపురం స్కూల్‌లో ఇద్దరు విద్యార్థుల మధ్య జరిగిన చిన్న గొడవను కొందరు రాజకీయ లబ్ధి కోసం కుల గొడవగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని, అందుకే పిల్లల విషయంలో తల్లిదండ్రుల ప్రమేయం చాలా అవసరమని స్పష్టం చేశారు.ఆడపిల్లలకు చదువుతో పాటు ఆత్మరక్షణ విద్యలు కూడా అవసరమని, మార్షల్ ఆర్ట్స్ నేర్పిస్తున్న ఉపాధ్యాయురాలు గౌస్యను ప్రత్యేకంగా అభినందించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన, బలవర్ధకమైన ఆహారం అందిస్తున్నామని తెలిపారు. అంతేకాదు, పాఠశాలకు గది నిండా పుస్తకాలు, 25 కంప్యూటర్లతో ఒక లైబ్రరీని ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఊపిరి తీసుకోవడం భారతీయులు చేసుకున్న అదృష్టమని రష్యా అధ్యక్షుడు పుతిన్ కితాబిచ్చారు.భారతదేశంలో పర్యటన సందర్భంగా ఇక్కడి నేషనల్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మోదీకి తన బాధ్యతల పట్ల ఉన్న అంకిత భావాన్ని ప్రశంసించారు. భారత్ తో తమకు ఎంతో నమ్మకమైన, ఫ్రెండ్లీ రిలేషన్స్ ఉన్నాయన్నారు. మోదీ చాలా నమ్మకమైన వ్యక్తి అని, ఎంతో నిజాయితీగా ఉంటారని ప్రశంసించారు.ప్రధాని నరేంద్రమోదీని కలవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడం, ఆర్థిక సహకారం, రక్షణ, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, అభివృద్ధి వంటి కీలక రంగాల్లో పరస్పర సహకారాలకు ఆయన కట్టుబడి ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా మోదీ మాస్కో పర్యటనకు వెళ్లిన విషయాలను గుర్తు చేసుకున్నారు.

## నాలుగు గోడల మధ్య మూడు గంటల ప్రెస్ మీట్ తో జగన్ సాధించిందేంటి?

ఉంటే ఓర్వలేక, బెంగళూరు నుంచి ప్రత్యేక విమానంలో వచ్చి విషం చిమ్మే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. గురువారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు వెళ్తుంటే జగన్ రెడ్డి దుష్ప్రచారం చేస్తున్నారని కొల్లు రవీంద్ర ఆరోపించారు. "ఆయనకు సంబంధించిన నాలుగు ఛానళ్లను పెట్టుకుని హంగామా చేస్తున్నారు. అందరు జర్నలిస్టులను పిలిచి, వారు వేసే ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం లేక తప్పించుకుంటున్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వంటి నరరూప రాక్షసుడిని దేవతామూర్తిగా, జోగి రమేశ్ లాంటి వారిని గొప్ప వ్యక్తులుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారా? తిరుమల పరకామణిలో స్వామివారి హుండీ కొట్టేసిన వారిని వెనకేసుకొచ్చి భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు" అని మండిపడ్డారు.మహిళలపై దాడులు చేసిన వారిని, గంజాయి సరఫరా చేసే వైసీపీ నాయకులను జగన్ సమర్థించడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్ర ప్రజలు ఛీ కొట్టినా జగన్‌కు సిగ్గురావడం లేదని, ఆయన నైజాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. "2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం క్లిష్ట పరిస్థితుల్లో అధికారం చేపట్టింది. వచ్చిన నాటి నుంచి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ ముందుకెళుతుంటే, సూపర్ సిక్స్ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు" అని విమర్శించారు.కూటమి ప్రభుత్వం పారదర్శకంగా, ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తోందని కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ రాష్ట్రానికి పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు తీసుకురావడానికి అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆయన వివరించారు. "64 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నాం. ఏడాదికి రూ.33 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. 'తల్లికి వందనం' ద్వారా 67 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ.10 వేల కోట్లు జమ చేశాం. 'అన్నదాత సుఖీభవ' రెండో విడత కింద రూ.6310 కోట్లు అందించాం. 'దీపం-2' పథకం ద్వారా రూ.2104 కోట్లతో 2.5 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశాం" అని తెలిపారు.మహిళల కోసం 'స్త్రీ శక్తి' పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం, 16,397 ఉపాధ్యాయ పోస్టులతో డీఎస్సీ నిర్వహించడం వంటివి తమ ప్రభుత్వ విజయాలని పేర్కొన్నారు. ధాన్యం సేకరించిన 24 గంటల్లోనే రైతులకు డబ్బులు చెల్లిస్తున్నామని, తుఫాన్ నష్టానికి హెక్టార్‌కు రూ.25 వేలు అందిస్తున్నామని అన్నారు."ఇవన్నీ ప్యాలెస్‌లలో కూర్చుంటే కనిపించవు జగన్ రెడ్డీ. మద్యం ద్వారా రూ.3,500 కోట్లు అవినీతికి పాల్పడిన మీరు మద్యం గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ కుంభకోణం నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికే ఈ ప్రెస్ మీట్ పెట్టారు. మీరు ఎన్ని కుట్రలు పన్నినా, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

## భారత్‌కు రష్యా నిజమైన స్నేహితుడు

ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. ఈ భేటీలో మోదీ-పుతిన్ మధ్య కీలక చర్చలు జరిగాయి. ఇరుదేశాల సంబంధాలు, అంతర్జాతీయ అంశాలపై చర్చ జరిగింది.పుతిన్‌కు ప్రధాని మోదీ శాంతి సందేశం ఇచ్చారు. ఇది శాంతియుగం.. భారత్ శాంతిపక్షమేనన్నారు. భారత్-రష్యా మధ్య 25 ఒప్పందాలు జరగనున్నాయని మోదీ అన్నారు. భారత్‌కు రష్యా నిజమైన స్నేహితుడన్న ప్రధాని మోదీ.. పుతిన్ విజన్‌ను అభినందించారు.వరుస భేటీతో పుతిన్ షెడ్యూల్ ఇవాళ (శుక్రవారం) బిజీబిజీగా సాగుతోంది. పుతిన్‌కు ఉదయం రాష్ట్రపతి భవన్ వద్ద భారత త్రివిధ దళాలు లాంఛనంగా స్వాగతం పలికాయి. పుతిన్‌ను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ సాదరంగా ఆహ్వానించారు. అనంతరం హైదరాబాద్ హౌస్‌లో సదస్సులో పాల్గొన్నారు. ఇదే భవనంలో పుతిన్‌కు, ఆయన ప్రతినిధి బృందానికి మోదీ విందు ఏర్పాటు చేశారు.సదస్సు తర్వాత ఇద్దరు నేతలు ఒక ఉమ్మడి ప్రకటన విడుదల చేయనున్నారు. అలాగే రష్యా ప్రభుత్వం ఆధ్వర్యంలోని న్యూ ఇండియా చానల్‌ను పుతిన్ ప్రారంభిస్తారు. భారత్ మండపంలో ఫిక్కి, రాస్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించే వ్యాపార సదస్సులో మోదీ, పుతిన్ పాల్గొంటారు. అనంతరం పుతిన్ గౌరవార్థం రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఇచ్చే విందులో పాల్గొంటారు. శుక్రవారం రాత్రి 9 గంటల సమయంలో పుతిన్ ఢిల్లీ నుంచి స్వదేశానికి బయలుదేరి వెళ్తారు.ఉక్రెయిన్‌లో 'శాంతియుత పరిష్కారం' కోసం రష్యా కృషి చేస్తోందని, అందుకు సంబంధించిన ప్రతిపాదన వివరాలను భారత్‌తో పంచుకున్నామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తెలిపారు. ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో జరిగిన సమావేశం అనంతరం ఇరువురు నేతలు సంయుక్త ప్రకటన చేశారు. సైనిక ఘర్షణ కాకుండా చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే సమస్యకు పరిష్కారం లభించాలని భారత్ కోరుకుంటున్నట్లు ప్రధాని మోదీ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.శుక్రవారం ఉదయం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో పుతిన్, మోదీ భేటీ అయ్యారు. రెండు రోజుల పర్యటన కోసం గురువారమే భారత్‌కు చేరుకున్న పుతిన్‌కు ప్రధాని మోదీ ఆత్మీయ ఆలింగనంతో ఘనస్వాగతం పలికారు. పుతిన్ తన ప్రత్యేక సాయుధ కారు 'అరస్ సెనెట్'ను కాదని, ప్రధాని మోదీ వ్యక్తిగత వాహనంలో ప్రయాణించడం వారి మధ్య ఉన్న బలమైన స్నేహబంధానికి నిదర్శనమని విశ్లేషకులు చెబుతున్నారు.ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమ దేశాలు ఈ పర్యటనను నిశితంగా గమనిస్తున్నాయి. భారత్ రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకోవడంపై అమెరికా వంటి దేశాలు ఆంక్షలు విధిస్తున్నా, భారత్ తన వాణిజ్యాన్ని కొనసాగిస్తోంది. ఈ పర్యటనలో భాగంగా రక్షణ సంబంధాలను బలోపేతం చేయడం, బయటి ఒత్తిళ్ల నుంచి ఇరు దేశాల వాణిజ్యాన్ని కాపాడుకోవడం, స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ల రంగంలో సహకారం వంటి అంశాలపై ప్రధానంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

# బిపిసిఎల్ ఉద్యోగాలలో స్థానిక యువతకి ప్రాధాన్యత ఇవ్వాలి..





**- కంపెనీ శంకుస్థాపన నాడే నైపుణ్యత శిక్షణ సంస్థకు కూడా శంకుస్థాపన జరిగే విధంగా చర్యలు : శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు**

**- ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు 12,500 మందికి ఉపాధి అవకాశాలు : శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు**

**- రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలంలో బిపిసిఎల్ కంపెనీ ఏర్పాటుకు అవకాశం ఏర్పడింది : జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**

**- బిపిసిఎల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థ నెల్లూరు జిల్లాకు రావడం గొప్ప విశేషం అందులో స్థానిక యువతకు తొలి ప్రాధాన్యతనిచ్చి ఉపాధి అవకాశాన్ని కల్పించడం జరుగుతుంది.... జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా**

ఉపాధి అవకాశాలు అధిక మోతాదులో కల్పించడంతోపాటు గ్రామాల అభివృద్ధికి సి ఎస్ ఆర్ నిధులు వినియోగం.... బిపిసిఎల్ కంపెనీ ప్రతినిధులు 17 వేల మొక్కలతో పచ్చదనం పెంపొందించేందుకు మహిళ సేవలు సద్వినియోగం చేసుకోవడం జరుగుతుంది.... బీపీసీఎల్ కంపెనీ ప్రతినిధులు.కందుకూరు నియోజకవర్గ గుడ్లూరు మండలం చేవూరు గ్రామంలో 1 లక్ష 3 వేల కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయనున్న బిపిసిఎల్ సంస్థలో స్థానిక యువతకు ముందుగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కందుకూరు శాసనసభ్యులు శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు గారు బిపిసిఎల్ సంస్థ ప్రతినిధులను కోరారు..గుడ్లూరు మండలం చేవూరు గ్రామంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శు క్లా ఆధ్వర్యంలో రామాయపట్నం పోర్ట్ పరిసర ప్రాంతంలో ప్రజా అభిప్రాయ సేకరణ కార్యక్రమం జరగగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మరియు సబ్ కలెక్టర్ దామెర హిమవంశి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతుల తరపున మాట్లాడిన 19 మంది రైతుల అభిప్రాయాలను వివరిస్తూ కంపెనీ స్థాపించే నాటికే స్థానిక యువతకు నైపుణ్యత శిక్షణ సంస్థను ఏర్పాటు చేసి కంపెనీలో అవకాశాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే పచ్చదనం పెంపొందించేందుకు మరియు కంపెనీ అవసరమైన చోట మహిళల అవసరాన్ని గుర్తించి వారికి సరైన ఉపాధి అవకాశం కల్పించాలని ఆయన అన్నారు. భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని అలాగే రైతు కూలీలను మత్స్యకారులను ఆదుకోవాలని అన్నారు. విద్య, ఉపాధి, ఉచిత వైద్యం వంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున సి ఎస్ ఆర్ నిధులతో చేయడంతో పాటు కొన్ని గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ అమలు చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. బిపిసిఎల్ సమస్త ఏర్పాటుకు భూములు ఇచ్చిన రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు రైతులకు హామీ ఇచ్చారు..కస్టమర్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషివలనే కందుకూరు నియోజకవర్గంలో బిపిసిఎల్ సంస్థ ఏర్పాటు కానుందని, దానికి అనుబంధంగా చాలా పరిశ్రమలు రాబోతున్నాయని వీటి ద్వారా కందుకూరు నియోజకవర్గం బాగా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే తెలిపారు.యువ నాయకులు నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఆనాడు కందుకూరు నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చెందిస్తామని చెప్పారని చెప్పిన విధంగా భారీ పరిశ్రమలు తీసుకువచ్చి వేల సంఖ్యలో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు.గతంలో కొన్ని కంపెనీలు ఇచ్చిన వాగ్దానాలను మరిచారని అలాకాకుండా బిపిసిఎల్ కంపెనీ ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చేలా చూడాలన్నారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బీపీసీఎల్ అనేది కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థఅని వారు బ్యాంకుల నుండి ఎటువంటి అప్పులు తీసుకోవలసిన అవసరం లేదన్నారు. లక్ష మూడు వేల కోట్ల రూపాయల సొంత నిధులతో రిఫైనరీ ప్లాంటు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో చేవూరు, రావూరు, చెన్నయ పాలెం, రుద్రకోట తదితర గ్రామాల నుండి ప్రజలు విస్తృత స్థాయిలో పాల్గొని విలువ గల ప్రశ్నలు సంధించడంతోపాటు క్రమ పద్ధతిలో వ్యవహరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు లేవనెత్తిన పలు అంశాలు మొత్తం రికార్డు చేయబడిందని సదురు రికార్డు రూపంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందన్నారు. సరైన నివేదికన ఆధారంగా రాతపూర్వకంగా అందరికీ తెలియజేయడం జరుగుతుందన్నారు. బిపిసిఎల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థ మోసపూరితమైనది కాదని ఈ కంపెనీ వల్ల రాబోయే 25 ,30 సంవత్సరములలో గణనీయమైన అభివృద్ధి జరుగుతుందని అభిప్రాయపడ్డారు. స్థానిక శాసనసభ్యులు మరియు రైతులు ప్రజలు కోరిన విధంగా కంపెనీ ఏర్పాటుకు శంకుస్థాపన నాడే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను కూడా శంకుస్థాపన చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.బిపిసిఎల్ కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ కంపెనీ ఏర్పాటుకు శంకుస్థాపన నాడే నైపుణ్యత శిక్షణ సెంటర్ ను కూడా శంకుస్థాపన చేయడం జరుగుతుందని ప్రజలలో బీపీసీఎల్ కంపెనీ పైన అవగాహన కల్పించేందుకు ప్రతి గ్రామం నుండి నలుగురిని ఎంపిక చేసి పంపినట్లయితే వారిని బిపిసిఎల్ కంపెనీ సొంత ఖర్చులతో కంపెనీ ఉన్నచోట అక్కడి వసతులను ఏర్పాట్లను చూసే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. బిపిసిఎల్ కంపెనీ పై ఎటువంటి ఆపోహలు లేకుండా చేయడం జరుగుతుందన్నారు. స్థానికులకు ఉపాధి కల్పనలో 70 శాతం ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని కంపెనీ ఏర్పాటు ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా చాలామందికి జీవనోపాధి ఏర్పడుతుందన్నారు.పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ అశోక్ కుమార్ నేతృత్వంలో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు కంపెనీ ప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పొట్టేళ్ల మురళి, పోలుగంగు కృష్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు....

# దళితవాడలో పశువులకు మేకలకు నిలయమైన నూతన అంగన్వాడీ భవనం.

చంద్రశేఖరపురం : ప్రజలకి చేరువ







చంద్రశేఖరపురం దళితవాడలో నిర్మాణం జరిగిన అంగన్వాడీ భవనం పరిస్థితి అదోగతిగా తయారైంది. ప్రభుత్వం లక్షలు ఖర్చు పెట్టి అంగన్వాడీ భవనం నిర్మాణం జరిగిందే కానీ అక్కడ వున్న మేకలకు పశు వులకు నిలయమై వున్నది. అసంపూర్తిగా నిర్మాణం జరిపిన ఆ భవనం అక్కడ గ్రామ వాసులకు అంకితమై పోయింది. ప్రస్తుతం వున్న అంగన్వాడీ బిల్డింగ్ 1500రూపాయల అద్దెతో పరాయి పంచన కాలం వెళ్ళబుచ్చు కోవాల్సిన పరిస్థితికి ఏర్పడింది. అసంపూర్తిగా వున్న అంగన్వాడీ భవనం మురికి కాలువల మధ్య నెలకొని ఉండడం ప్రధాన అంశం గా చెప్పవచ్చును. లక్షలు ఖర్చు పెట్టి చెరువు వర్ధ మురికి కాలువల మధ్య నిర్మాణం జరిపిన అంగన్వాడీ భవనం అక్కడ గ్రామ వాసులకు పరిమితమై వున్నది. చంద్రశేఖరపురంలో ఎక్కడ స్థలం లేనందున చెరువు వర్ధ మురికి కాలువల్లో భవనాన్ని నిర్మించ్చారని అక్కడ ప్రజలు వాపోతున్నారు.

# గ్రామపార్టీ అధ్యక్ష బరిలో చీర్లదిన్నె డీలర్

కనిగిరి : ప్రజలకు చేరువ



చీర్లదిన్నె పంచాయతి గ్రామపార్టీ అధ్యక్ష బరిలో డీలర్ కొప్పర్తి ఓబులరెడ్డి ఉన్నట్లు విశ్వసనీయసమాచారం. ఇంతవరకు గ్రామపార్టీ అధ్యక్షుడు గా వున్న నల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన అట్లా మల్లికార్జునరెడ్డి అకాల మరణం చెందినందున పార్టీ అధ్యక్ష పదవిలో కొత్తవారికి అవకాశం ఉంటుంది. పూర్వం నుండి రెవిన్యూ గ్రామం గా వున్న చీర్లదిన్నె పేరుకు మాత్రమే పంచాయతి హెడ్ క్వార్టర్. కానీ రాజకీయ పదవుల విషయానికి వస్తే ఆ పంచాయతి పరిధిలో ఉండే ఇతర గ్రామాలకు సంబందించిన వారు వున్నారు. ఈనాటి వరకు చీర్లదిన్నె పంచాయతి సర్పంచ్ గా అట్లావారిపల్లి పాతపాడు నల్లారెడ్డిపల్లి గ్రామాదుల వారు పదవులు చేపట్టారు. కానీ చీర్లదిన్నె గ్రామానికి చెందినవారు ఏ పదవిని ఆసించకపోవడం గమనార్హం. కనీసం గ్రామ పార్టీ అధ్యక్ష పదవినైనా చీర్లదిన్నె డీలర్ కొప్పర్తి ఓబులరెడ్డి కి ఏకగ్రీవ గ్రామపార్టీ అధ్యక్ష పదవి ఇచ్చినట్లయితే బాగుంటుందని పంచాయతి ప్రజల్లో విభిన్న వర్గాల మధ్య చర్చనీయాంసంగా మారింది. త్వరలో జరిగే పంచాయతి ఎన్నికల్లో డీలర్ ఓబులరెడ్డి సహకారంతో తెలుగు దేశం పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఘనవిజయం సాధించడానికి మెరుగైన అవకాశాలు ఉన్నట్లు చెప్పవచ్చును. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి వున్న మంచి మనస్సుతో డీలర్ ఓబులరెడ్డి కి గ్రామపార్టీ అధ్యక్ష పదవి ఇచ్చులాగున చేయుదురని పంచాయతి ప్రజలు తమ మనోభావాన్ని వ్యక్తం చేయుచున్నారు.

# ప్రభుత్వ గిరిజన ఉన్నత ఆశ్రమ పాఠశాలలో పేరెంట్స్ , టీచర్స్ ఆత్మీయ సమావేశం







పొన్నలూరు : ప్రజలకు చేరువ

పొన్నలూరు మండలంలోనీ ప్రభుత్వ గిరిజన ఉన్నత ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పి.మాధవరావు ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశం స్కూల్ ఆవరణంలో ఏర్పాటు చేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మరియు కార్య పరిశీలకులుగా విచ్చేసిన మండల వ్యవసాయాధికారి వి రాము మాట్లాడుతూ తల్లి దండ్రులు, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు సమావేశం అయ్యి వారి యొక్క పిల్లల భవిష్యత్ గురించి తెలుసుకోవడం, మరియు చదువులో వారి ప్రోగ్రెస్ గురించి తెలుసుకొని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నడుచుకొని భావి తరాలకు మంచి ఉన్నత విద్యతతో కూడిన పౌరులను చేయడమే దీని ఉద్దేశ్యం అని చెప్పారు, మండల విద్యాశాఖాధికారి ఇ.రవిచంద్ర మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఎటువంటి దురలవాట్లు,వ్యసనాలకు, దూరంగా ఉండి విద్యార్థులు క్రమశిక్షణతో కలిగి,తల్లితండ్రులు విద్యార్థులు వ్యసనాలను గమనిస్తూ వారి భవిష్యత్తు కు మంచి బాట వేసుకోవాలని సూచించారు.పాఠశాల కమిటీ అధ్యక్షులు ఎం. శాంతి.మాట్లాడుతూ తల్లితండ్రులను,గురువులను విద్యార్థులు గౌరవించి మంచి ఫలితాలను పొందుతూ పాఠశాలకు మంచి పేరు తో పాటు క్రమశిక్షణతో భావి తరాలకు విద్యతో పాటు సంస్కారం కలిగి మంచి ఉన్నతమైన శిఖరాలు అధిరోహించాలని తెలిపారు. తదుపరి పేరెంట్స్ కి విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డు లను అందజేశారు.పై కార్యక్రమంలో క్లస్టర్ సి ఆర్ పి షేక్ భాష, పాఠశాల ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులు ,పిల్లల తల్లితండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్

కనిగిరి : ప్రజలకి చేరువ






ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కనిగిరి డిఎస్పి శ్రీ పి సాయి ఈశ్వర్ యశ్వంత్, కనిగిరి సీఐ యు శ్రీనివాసులు , కనిగిరి హెచ్చెంపాడు ఎస్ఐ కే మాధవరావు ఆధ్వర్యంలో కనిగిరి సీఐ కార్యాలయ ఆవరణలో కనిగిరి, హెచ్ఎం పాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చెడు నడత కలిగిన డోషియర్ క్రిమినల్స్, రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్ ఉన్న వ్యక్తులను సీఐ కార్యాలయం కు పిలిపించి ఇకపై ఎటువంటి నేరాలు జోక్యం చేసుకోకూడదని, మంచి ప్రవర్తనతో నడుచుకోవాలని కౌన్సిలింగ్ ఇచ్చి అనంతరం వారిపై ఉన్న కేసులు వివరాలను గురించి అడిగి జాగ్రత్తగా ఉండవలెనని, లేనియెడల చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని డి.ఎస్.పి అన్నారు.

# సర్కిల్ ఇన్స్పెక్టర్ ను కలసిన న్యాయవాది పాశం టీ డీ పీ నాయకులు రాచమళ్ళ

కనిగిరి : ప్రజలకు చేరువ

నూతనంగా కనిగిరి పోలీస్ స్టేషన్ కు విచ్చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉప్పు శ్రీనివాసులు ను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాచమళ్ళ శ్రీనివాసరెడ్డి ప్రముఖ న్యాయవాది పాశం పిచ్చయ్య వారలు శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి పిచ్చయ్య బొకేద్వారా సీ ఐ వారికీ అభినంద నలు తెలియజేసారు.



# డాక్టర్ ని వెంటనే సస్పెండ్ చేయాలి..

ప్రజలకు చేరువ



ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో ఎమ్మెల్యే అరవిందబాబు అనుచరుల కనుసన్నల్లో అవినీతి అక్రమాల దందా రుగుతుందని ప్రజలు ఆరోపించారు.! చిన్న ఆపరేషన్ జరిగిన రమాదేవి అనే మహిళ తొడలో సర్జికల్ బ్లేడును గుచ్చి వదిలేసిన ప్రభుత్వ ఏరియా వైద్యశాల డాక్టర్ పై కామశిక్షణ రహిత చర్యలు తీసుకోవాలని రోగి బంధువులు కోరారు.! ఇన్ఫెక్షన్తో పేషెంట్ పరిస్థితి విషమం మారిందన్నారు ! తక్షణమే రమాదేవికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి అని బంధువులు డిమాండ్ చేశారు ! ఆపరేషన్ నిర్వహించిన డాక్టర్ను వెంటనే సస్పెండ్ చేయాలి కోరారు. ! ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో జరుగుతున్న అవినీతి దందాపై కలెక్టర్ తక్షణమే విచారణ జరిపించి బాధ్యులను శిక్షించాలి డిమాండ్ చేసిన పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి స్థానిక బాలయ్య నగర్ లో నివసిస్తున్న టి రమాదేవి అనే మహిళకు చిన్న ఆపరేషన్ జరిగిన సమయంలో ప్రభుత్వ ఏరియా వైద్యశాల డాక్టర్ ఆమె తొ డలో సర్జికల్ బ్లేడు గుచ్చి వదిలేసిన వ్యవహారంపై పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...నవంబర్ 26వ తేదీన స్థానిక బాలయ్య నగర్ లో నివసిస్తున్న టి రమాదేవి అనే మహిళకు ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో చిన్న ఆపరేషన్ నిర్వహించిన ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ పేషంట్ తొడలో సర్జికల్ బ్లేడ్ ను గుచ్చి నిర్లక్ష్యంగా వదిలేయటం దారుణమైన అంశమని ,పది రోజుల నుంచి తొడ దగ్గర వాసి నొప్పి చేస్తుందని వైద్యశాల చుట్టూ తిరిగినా ఆసుపత్రి వర్గాలు స్పందించకపోవడం దారుణమైన అంశమని, ఈరోజు ఆమె పరిస్థితి విషమించడంతో ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి ఎక్స్రే తీయించినప్పుడు ఆమె తొడ లో సర్జికల్ బ్లేడ్ గుచ్చుకొని కనపడిందని, ఇంత నిర్లక్ష్య పూరితంగా సర్జికల్ బ్లేడ్ ను పేషంట్ శరీరంలో వదిలేయటం ఘోరమైన అంశమని, శస్త్ర చికిత్స పూర్తయిన తర్వాత పేషెంట్ కు స్టెరిలైజేషన్ సర్టిఫికెట్ కూడా ప్రభుత్వ ఆసుపత్రి వర్గాలు ఇచ్చాయని, ఈ రమాదేవి అనే మహిళ ఆపరేషన్ కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళినప్పుడు ఆపరేషన్ చేయడానికి 2000 రూపాయలు డిమాండ్ చేశారని ,2000 రూపాయలు తీసుకొని సర్జరీ నిర్వహించడం జరిగిందని ,ఆపరేషన్ జరిగే సమయంలో నొప్పి ఎక్కువగా ఉంది, బాధగా ఉందని చెబితే డాక్టర్ పేషెంట్ చెంప పైన రెండుసార్లు కొట్టడం జరిగిందని ఇది చాలా ఘోరమైన అంశమని, అన్నారు.సర్జరీ అనంతరం తొడ దగ్గర గుచ్చుకుంటుందని పేషెంట్ చెప్పిన,వైద్యులు పట్టించుకోలేదని, ఇప్పటికీ పది రోజుల నుంచి ప్రతిరోజు ఆసుపత్రి చుట్టూ పేషెంట్ తిరుగుతున్న వైద్యులు ఎవరు స్పందించలేదని ఒక డాక్టర్ ఏదైనా శస్త్ర చికిత్స జరిగినప్పుడు సర్జికల్ బ్లేడ్ గాని ఇతర వస్తువులు గాని మిస్ అయితే వెంటనే అశ్రద్ధ చేయకుండా మిస్సయిన వస్తువులను వెరిఫై చేయాలని కానీ ప్రభుత్వ ఆసుపత్రి వర్గాలు ఈ విధంగా ఎటువంటి చర్యలు తీసుకోలేదని ,ప్రభుత్వాసుపత్రి వర్గాలు మనుషుల్లా కాకుండా మృగాలుగా వ్యవహరించారని ఒక పేషంటు బాధగా ఉందని నొప్పిగా ఉందని చెప్పినప్పుడు ఆమెను కొట్టడం చాలా దారుణం.వైద్యం కోసం వచ్చిన పేదల దగ్గర శస్త్ర చికిత్సల కోసం రెండు నుంచి మూడు వేల రూపాయలు డిమాండ్ చేస్తున్నారని, వార్డుబాయ్స్ కూడా 500 రూపాయలు డిమాండ్ చేసి వసూలు చేస్తున్నారని,ఈ విధంగా పేదల వద్ద డబ్బులు చేసేయడం దారుణమైన అంశమని, ఈ హాస్పిటల్ లో ఎక్స్రే మిషను మరియు అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ లేదని ,ఇవన్నీ బయట చేయించుకోవాలని పేషెంట్లకు సూచిస్తున్నారని ,బయట స్కానింగ్ సెంటర్లు ఎక్స్రే ప్లాంట్ లు నిర్వహించేది ఎమ్మెల్యే అనుచరులని ప్రభుత్వ ఆసుపత్రిలో చేయాల్సిన పరీక్షలు బయటకు పంపించి ఎమ్మెల్యే అనుచరులు పేదలను దోపిడి చేస్తున్నారని, ఆసుపత్రి చైర్మన్ ఎమ్మెల్యే తో పాటు కార్లో తిరుగుతుంటాడని, ఈ శస్త్ర చికిత్స నిర్వహించిన డాక్టర్ కూడా ఎమ్మెల్యే తో తిరుగుతుంటాడని, ఈ ముగ్గురు మంచి స్నేహితులని, సదరన్ క్యాంపులో ఫిజికల్ హ్యాండీక్రాఫ్ట్ సర్టిఫికెట్ కోసం 25 వేల నుంచి 30 వేల రూపాయలు డిమాండ్ చేస్తున్నారని, ఈ వసూలు చేసిన డబ్బులో సగం డబ్బులు ఎమ్మెల్యేకు అందుతున్నాయని తీవ్రంగా ఆరోపణలు చేశారు. ఆసుపత్రిలో చిన్న చిన్న వస్తువులు కాటన్ మరియు ఇంజక్షన్లకు కూడా బయట మెడికల్ షాప్ నుంచి తెప్పిస్తున్నారని, ఈ మెడికల్ షాప్ వద్ద నుంచి వైద్యులు కమిషన్లు దండుకుంటున్నారని ,ఈ చిన్న ఆపరేషన్ (ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ )కేంద్ర ప్రభుత్వ పథకం అని ఈ పథకంలో ఆపరేషన్ చేసుకున్న పేషెంట్ కు 400 రూపాయలు ఆశా వర్కర్ కు 600 రూపాయలు ఇవ్వాలని ,కనీసం ఆ డబ్బులు కూడా పేషెంట్ కు ఇవ్వకుండా పేషంట్ దగ్గరే ?2000 వసూలు చేయడం దారుణమైన అంశం అని ,గత వైసిపి ప్రభుత్వ హయంలో ప్రతి చిన్న వస్తువు, మందులు హాస్పిటల్ లోనే జగనన్న అందించారని ,ఎక్కడా పేద వాళ్ళ దగ్గర ఒక రూపాయి కూడా ఎవరు వసూలు చేయలేదని, ప్రస్తుతం నరసరావుపేట ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో ఎమ్మెల్యే అనుచరుల కనుసన్నులలో అక్రమాలు జరుగుతున్నాయని ,పేదలను దారుణంగా దోచుకుంటున్నారని ఇక్కడ ఎమ్మెల్యే ఒక వైద్యుడు అయినప్పటికీ ఎందుకు ఇంత నీచానికి పాల్పడుతున్నారని, ఎమ్మెల్యే రివ్యూ పెట్టి అక్రమాల మీద మాట్లాడాల్సింది పోయి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ,ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో కోవిడ్ సమయంలో కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి 200 పడకల ఆసుపత్రి చేయడం జరిగిందని , అయినప్పటికీ ఇప్పుడు డాక్టర్లు మరియు సిబ్బంది పూర్తిగా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని ఈ విషయంపై తక్షణమే కలెక్టర్ స్పందించి విచారణ చేయించి హాస్పిటల్లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై విచారణ చేయించి సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, శస్త్ర చికిత్స నిర్వహించిన డాక్టర్ను తక్షణమే సస్పెండ్ చేయాలని, రమాదేవి కి తక్షణమే నష్టపరిహారం అందించాలని, కేంద్ర ప్రభుత్వ ఇంటెన్సివ్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రేపు కలెక్టర్ కి కూడా వినతిపత్రం సమర్పించనున్నామని, ప్రస్తుతం ఇన్ఫెక్షన్ తో బాధపడుతున్న టి రమాదేవి ని తన హాస్పటల్లో చేర్పించుకొని తొడలో ఉన్న సర్జికల్ బ్లేడ్ ను తొలగించడం జరిగిందని, ఈ ఆపరేషన్ కొరకు పేషెంట్ వద్ద ఒక్క రూపాయి కూడా డబ్బులు వసూలు చేయకుండా ఉచితంగా చేశామని తెలియజేశారు.

విలేకరుల సమావేశంలో ఆయనతోపాటు పేషెంట్ మరియు పేషెంట్ బంధువులు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న పవన్ కళ్యాణ్.

ప్రజలకు చేరువ



ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిలకలూరిపేట శారద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సైన్స్ , ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ తోపాటు పాఠశాలలోని తరగతి గదులను, లైబ్రరీని పరిశీలించారు. పట్టుదల కృషి ఉంటే ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు వెతుకుతారని ఆయన అన్నారు. బాగా చదివి మంచి ప్రయోజకుల అవ్వాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పల్నాడు జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రార్థన చేస్తూనే

## గుండెపోటుతో పాస్టర్ మృతి.

ప్రజలకు చేరువ



పాస్టర్ జోసెఫ్ గురువారం రాత్రి గుంటూరు ప్రార్థన జరుగుతుండగా గుండెపోటు వచ్చిందని వారి బంధువులు తెలిపారు. హాస్పిటల్ తీసుకెళ్లారు. మార్గమధ్యంలోనే చనిపోయారని వారి కుటుంబాల కొరకు ప్రార్థించాలని కుటుంబీకుల అభ్యర్థించారు.


# లగడపాడు గ్రామంలో ఎంపీపీ స్కూల్ లో మెగా పిటిఎం 3-0 కార్యక్రమం



పెదకూరపాడు మండలం లగడపాడు గ్రామంలో ఎంపీపీ స్కూల్ లో శుక్రవారం నాడు మెగా పేరెంట్స్ డే ( మెగా పి టి ఏం 3-0) ప్రధానోపాధ్యాయులు నందూరి సురేష్ ఆద్వర్యం లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నందూరి సురేష్ మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థుల ప్రోగ్రెస్, మరియు విద్యార్థులపట్ల తల్లి దండ్రులు తీసుకోవలసిన చర్యలు పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం తరుపున అందుతున్న సదుపాయాలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు పాటిబండ్ల శిరీష, గ్రామ పెద్దలు వట్టికూటి శివరామ కృష్ణయ్యగారు, పూర్వ విద్యార్థి చిల్లపల్లి సత్యం,సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది ఖలిదా హస్సాన్ ,విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొని జయప్రదం చేశారు.

# భామిని ఆదర్శ పాఠశాలలో పండుగ వాతావరణం లో మెగా పీటీఎం





## - పెద్దఎత్తున హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు

గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన సీఎం ప్రభుత్వ పాఠశాలల్లో క్లిక్కర్ విధానానికి శ్రీకారం విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించిన ముఖ్యమంత్రి నైతిక విలువలు, పరిసరాల పరిశుభ్రత, ఆత్మరక్షణపై ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు పాలకొండ , పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం భామిని ఆదర్శ పాఠశాల, జూనియర్ కాలేజీలో నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్(మెగా పీటీఎం 3.0) ఆద్యంతం పండుగ వాతావరణంలో జరిగింది. ఈ వేడుకకు పెద్దఎత్తున విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరయ్యారు. ముందుగా భామిని ఆదర్శ పాఠశాల ఆవరణానికి చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్వాగతం పలికారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్(ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) కార్యక్రమాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సీఎం, మంత్రి లోకేష్ ఇంటరాక్ట్ అయ్యారు. గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ యాప్ గురించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు మంత్రి లోకేష్ వివరించారు. ఎఫ్ఎల్ఎన్ యాప్ ద్వారా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను, ప్రోగ్రెస్ రిపోర్ట్ లను ఈ సందర్భంగా సీఎం పరిశీలించారు. అనంతరం జాదూ పిటార్, గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ మెటీరియల్ ను పరిశీలించారు. పాఠశాలలో స్పోర్ట్స్ రూమ్, స్కిల్ అండ్ లెర్నింగ్, స్టెమ్ ల్యాబ్ సందర్శన పాఠశాలలో స్పోర్ట్స్ రూమ్, స్కిల్ అండ్ లెర్నింగ్ ల్యాబ్, స్టెమ్ ల్యాబ్ ను మంత్రి లోకేష్ తో కలిసి చంద్రబాబునాయుడు పరిశీలించారు. వివిధ క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులను ఈ సందర్భంగా సీఎం అభినందించారు. విద్యార్థులు రూపొందించిన పలు ఆవిష్కరణలు, ప్రాజెక్టులను పరిశీలించారు. విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఫోటోలు దిగారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ముఖాముఖి ల్యాబ్ లను పరిశీలించిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ పాఠశాలలోని తొమ్మిదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్ట్ లు, హాజరు శాతంను పరిశీలించారు. విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాల పనితీరు, ఉపాధ్యాయుల బోధన, విద్యార్థుల అభ్యసన ఫలితాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం నాణ్యత గురించి వాకబు చేశారు. తల్లిదండ్రుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అందరితో కలిసి ఫోటోలు దిగారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్లిక్కర్ విధానానికి శ్రీకారం భామిని ఆదర్శ పాఠశాల వేదికగా ప్రభుత్వ పాఠశాలల్లో క్లిక్కర్ విధానానికి మంత్రి నారా లోకేష్ తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యారు. తరగతి గదిలో వీడియో ప్రదర్శించి క్లిక్కర్ విధానం ద్వారా స్టూడెంట్ అసెస్ మెంట్ చేశారు. క్లిక్కర్ విధానంలో 2,300 వీడియోలు రూపొందించినట్లు ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ సీఎం చంద్రబాబునాయుడుకు వివరించారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి ఫోటోలు దిగారు. నైతిక విలువలు, పరిసరాల పరిశుభ్రత, ఆత్మరక్షణపై ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ ను పురస్కరించుకుని సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జి.బాబురావు పాఠశాల వార్షిక నివేదికను సమర్పించారు. అనంతరం 6వ తరగతి విద్యార్థి కేదార్ సాయి నైతిక విలువలను పద్యాల రూపంలో చెప్పడం ఆకట్టుకుంది. పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర, నెలసరి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాల్య వివాహాలపై ఇంటర్ సెకండియర్ విద్యార్థిని సీహెచ్ శోభారాణి ప్రసంగం అందరినీ ఆలోచింపజేసింది. అనంతరం బాలికల ఆత్మరక్షణను వివరిస్తూ 6 నుంచి 12వ తరగతి విద్యార్థినులు బేసిక్ సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ ను పదర్శించారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ భోజనం చేశారు.

ఈ కార్యక్రమం లో విద్యాశాఖ రాష్ట్ర కార్యదర్శి కోన శశిధర్, కమిషనర్ విజయరామరాజు, సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, మన్యం జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి, భామిని ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.బాబూరావు, పాఠశాల ఎస్ఎంసి ఛైర్మన్ వానపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోజుకొక వేషధారణలో జిజిహెచ్ సూపరిండెంట్

ప్రజలకు చేరువ

పాతుక పోయిన అవినీతి ని తొలగించే స్థితిలో లేని కొందరు జిజిహెచ్ ఉద్యోగుల ను గుర్తించేందుకు సూపర్నెంట్ పలు రకాల వేషధారణలో గుట్టు రట్టు చేసేందుకు కంకణం కట్టుకున్నారు.ఉన్నతస్థాయి లోని కొందరి అండదండలతో అవినీతి చేపలు రెచ్చిపోతున్నట్లు గుర్తించారు. మారు వేషంలో జిజిహెచ్ సూపరిండెంట్ ఎస్ఎస్ వి రమణ మార్చురిలో గంట పాటు పరిశీలన చేపట్టారు. రాత్రి చనిపోయిన రోగుల బంధువుల నుంచి వివరాలు సూపరిండెంట్ సేకరించారు. ఏ రోజు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితిలో సిబ్బంది భయాందోళనలో ఉన్నారు. ఇలాంటి మంచి మంచి అధికారులు ఉన్నంతకాలం తప్పు చేస్తే లంచగొండి అధికారులు భయం చాలారేగుతుందని స్థానిక ప్రజలు గుసగుసలాడారు.

# జూనియర్ కళాశాల నందు మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం

కందుకూరు : ప్రజలకి చేరువ



తిక్కవరపు రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ( 3.0) వేడుకలు ఘనంగా జరిగినవి .ఈ కార్యక్రమము కళాశాల ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి గారు అధ్యక్షతన జరిగినది.అతిధులుగా పొన్నగంటి రామయ్య హాజరయ్యారు. (రామయ్య చారిటబుల్ ట్రస్ట్)విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ లో గాని అవసరమైన పుస్తకాలు అందించడంలో నా వంతు పాత్రను పోషిస్తానని విద్యార్థుల అభివృద్ధిలో అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. మరొక అతిథి సందాని సైకిల్ షాప్ అధినేత సంధాని మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్ అయిపోయిన తర్వాత కోర్సులు ఎంపికలో అధ్యాపకుల సహాయ సహకారాలు తీసుకొని ముందుకు వెళ్లాలని విద్యార్థులు ఇంజనీరింగ్ వైపే కాకుండా సి ఏ ను కూడా ఒక అవకాశం గా ఎంచుకొని ముందుకు వెళ్లాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ కళాశాల నివేదికను అందించి విద్యార్థులను అభివృద్ధి పదం లోకి వెళ్లినట్టుగా సలహాలు సూచనలు తెలియజేశారు. కళాశాల విద్యార్థులు అఖిల శ్రీ, రబ్బి ఆటలో నేషనల్ కి ఎంపిక కావటం గర్వకారణం. అలాగే చంద్ర శేఖర హ్యాండ్ బాలు పోటీలలో నేషనల్ కు సెలెక్ట్ కావడం జరిగినది వీరికి ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక సిబ్బంది అభినందనలు తెలియజేశారు.కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.